
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
సోమవారం 25 నవంబర్ 2024 3 పేజీలు

### ఇచ్చిన హామీలను సంవత్సరంలోపే

# ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే

### - మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

### - పంచాయతీ నూతన భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య రెంజల్**

ఇచ్చిన హామీలను సంవత్సరంలోపే ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని మండలంలోని వీరన్నగుట్టతండా,బోర్గం,మౌలాలితాండగ్రామపంచాయతీలకుభవనాలు మంజూరైనటువంటి కార్యాలయాలకు నిర్మాణ పనులు చేపట్టేందుకై శంకుస్థాపన కార్యక్రమాన్ని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేపట్టారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే పర్యటన చేపట్టి, గ్రామపంచాయతీ కార్యాలయాలు మంజూరు కావడంతో వాటి నిర్మాణం కొరకు శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఎంజి ఎన్ఆర్ ఈజీఎస్ నుండి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలంలోపే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతులకు రుణమాఫీతో పాటు బోనస్ను కూడా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ (మిగతా 2లో)



### ఎల్లారెడ్డి ఎమ్మెల్యేపై టీపీసీసీ చీఫ్

# మహేష్ కుమార్ గౌడ్‌కి సీనియర్ల ఫిర్యాదు

**సూర్య కామారెడ్డి బ్యూరో**



గాంధీభవన్లో ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుపై ఆ నియోజకవర్గ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేకుండా ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని ఆరోపించారు.. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వం మీద ధర్నాలు రాస్తారోకోలు చేస్తుంటే కనీసం ఖండించడం కూడా లేకుండా అసలు స్థానికంగా ఉండకుండా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి కూడా చేయలేని పరిస్థితిలో ఉంటూ అదే విధంగా క్యాంపు కార్యాలయంలో కనీసం జాతీయ జెండాని కూడా ఎగం´వేయకుండా అవమానపరుస్తూ నియంత పాలన నిర్వహిస్తున్నారు అని ఎల్లారెడ్డి నియో జకవర్గంలో తన వ్యక్తిగత సిబ్బందితో నాయకులను బెదిరిస్తున్నారని ఎమ్మెల్యే స్థానికంగా ఉండకుండా విదేశాలకు వెళ్తూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులతో కాకుండా వ్యక్తిగత సిబ్బందితో పంచుతూ మమ్మల్ని అవమాన పరుస్తున్నారని ఫిర్యాదు చేస్తూ గత 20 ఏళ్లుగా పార్టీకి పనిచేస్తున్న వారిని కనీసం గుర్తించడం లేదని ఆవేదనతోఎవరన్నా ఎదురు మాట్లాడితే గూండాగిరి చేస్తూ దూషిస్తూ కొడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో కనీసం ప్రోటోకాల్ పాటించకుండా ఒంటెద్దు పోకడలతో ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదు చేశారు.

## సిద్ది రామేశ్వర ఆలయంలో సామూహిక అభిషేకాలు

సూర్య- బిక్కనూర్ (వివరాలు 2లో)



## కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

సూర్య రెంజల్ (వివరాలు 2లో)



## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**నిజామాబాద్ జిల్లా**

◆డిచ్ పల్లి ◆సిరికొండ ◆ధర్పల్లి ◆నిజామాబాద్ ( సౌత్ ) ◆నిజామాబాద్ ( నార్త్ )
◆నిజామాబాద్ రూరల్ ఆర్.సి. ◆నిజామాబాద్ అర్బన్ ఆర్.సి. ◆ఇందల్వాయి
◆బాల్కొండ మండలం ◆నందిపేట్ ◆వేల్పూర్ ◆బాల్కొండ ఆర్.సి. ◆జక్రాన్‌పల్లి
◆ఎర్గట్ల ◆ముప్కాల్ ◆డొంకేశ్వర్ ◆ఆలూర్ ◆వర్ని ◆రుద్రూర్
◆చందూర్ ◆మోస్రా ◆సేలూర ◆పోతంగల్

**కామారెడ్డి జిల్లా**

◆బిచ్కుంద ◆జుక్కల్ మండలం◆మద్నూర్ ◆నిజాంసాగర్
◆పిట్లం ◆నసురుల్లాబాద్ ◆పెద్ద కొడపగల్ ◆డోంగ్లీ ◆మహమ్మద్‌నగర్
◆కామారెడ్డి మండలం
◆రామారెడ్డి ◆తాడ్వాయి◆పాల్వంచ ◆ఎల్లారెడ్డి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య
ఆసక్తి గలవారు సంప్రదించగలరు
సెల్: 98491 10524, 85229 25080

# కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో నవంబర్ 26న జిల్లాలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని 26న నిరసన కార్యక్రమాలు కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూకేంద్రంలో మూడోసారి ధికారానికి వచ్చిన బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని, స్వావలంబనను తాకట్టు పెడుతున్నదని ఆరోపించారు. నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు సాగిలపడుతుందని, జాతీయ వనరులు, సంపదను లూటీ చేస్తున్నదని అన్నారు. నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి 100 రోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుందని ఆయన విమర్శించారు. లేబర్ కోడ్లను నోటిపై చేయడం, భారతీయ న్యాయ సంహిత-2023 (బిఎన్ఎస్)ను అమలు చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా కార్పొరేట్, పెట్టుబడిదారుల, బడావ్యాపారస్తులు ఆర్థిక వెసులుబాట్లకు కల్పించే చర్యలను వేగవంతం చేసిందని వెల్లడించారు. పరిపాలనలోకి వచ్చిన 20రోజుల్లోనే మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా 8మంది మైనారిటీ మతస్తుల మీద మూకదాడులకు దిగడం ద్వారా ఆర్ఎస్ఎస్, దాని హిందుత్వ మత శక్తులు తమ మత విద్వేష ఎజెండాను అమానుషంగా కొనసాగిస్తున్నదని ప్రసాద్ విమర్శించారు. ఈ నేపథ్యంలో 10 జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 2024 నవంబర్ 15-25 వరకు రాష్ట్రవ్యాప్తంగా కరపత్రాల పంపిణీ, సభలు, సమావేశాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు విస్తృత ప్రచారం చేసి, నవంబర్ 26న అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు చెయ్యాలని పిలుపునిచ్చినట్టు వివరించారు. రాష్ట్రంలోని కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు, యావత్ శ్రమజీవులు వేలాదిగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం సహజ వనరులు, ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు తెగనమ్ముతోందని ఆరోపించారు. 2016లో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఇచ్చిన కనీస మద్దతు ధర హామీ నేటికీ అమలు కాలేదని, రైతుల డిమాండ్ ప్రకారం (సి2 ం 50) పంటల పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50శాతం కలిపి మద్దతు ధరలను పెంచడం లేదన్నారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఆహార ఉత్పత్తుల సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకటేష్, సిఐటియు జిల్లా సహ కార్యదర్శి నన్నేసాబ్, జిల్లా నాయకులు గణేష్, టారి రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో ధాన్యం తరలింపును పరిశీలించిన తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని గండి మాసనిపేట్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం తాసిల్దార్ మహేందర్ కుమార్ , గిర్ధవార్ శ్రీనివాస్ తో కలిసి కొనుగోలు వద్ద ధాన్యం తరలింపుకు ఏర్పాటు చేసిన లారీలను పరిశీలించారు, అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు, లోడింగ్, అన్లోడింగ్ తొందరగా అయ్యే విధంగా చూస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రెండు రోజులు సెంటర్లో వున్న నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు సెంటర్ల వద్ద రైతులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే తెలియజేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ , గిర్ధవార్ శ్రీనివాస్ తో పాటు కొనుగోలు కేంద్రాల్లో ఉండే నిర్వాహకులు , రైతులు పాల్గొన్నారు

## ఆలయ కోడెల ఆహారానికి వరిగడ్డి వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో ఉన్న కోడెలకు ఆహారంగా వరిగడ్డిని మండల కేంద్రానికి చెందిన బత్తుల రాజు ఆదివారం ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహణాధికారి పద్మ శ్రీధర్ మాట్లాడుతూ రాజు 22 కట్టల వరిగడ్డిని ఆలయ కోడెలకు వితరణ చేయడం అభినందనీయమన్నారు. రైతులు వరి గడ్డిని కాల్చకుండా ఆలయంలో ఉన్న కోడెలకు ఆహారంగా తీసుకొని రావాలని చెప్పారు.

## మాలలు సింహగర్జనకు భారీగా తరలి రావాలి

### - మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి

**సూర్య రెంజల్**



డిసెంబర్ 1న మాలల సింహ గర్జనకు మండలంలోని మాలలు భారీగా తరలిరావాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి అన్నారు.ఆదివారం మండల కేంద్రంతోపాటు నీలా, పేపర్ మిల్, తాడ్ బిలోలి,బోర్గం, గ్రామాలలో మాల మహానాడు నాయకులు,కార్యకర్తలతో కలిసి గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మాలలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో డిసెంబర్ 1న చలో హైదరాబాద్ మాల సింహగర్జనను రాష్ట్ర కమిటీ తలపెట్టిందన్నారు.గ్రామాలలో మాలలను ఐక్యం చేస్తూ హలో మాల -చలో హైదరాబాద్ పేరిట పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.మాల మహానాడు మండల నాయకులు శ్రీకాంత్, సిద్ధ ప్రభాకర్,యాపార శంకర్,జంగం గంగాధర్, అబ్బయ్య, డైరీ సాయిలు, పోచయ్య, ప్రభాకర్, గంగాధర్,నీరడి ప్రసాద్, కృష్ణ,గంగాధర్,సాయిలు,నాగరాజు,శ్రీకాంత్ అబ్బుల్లా, క్రాంతి కుమార్,ప్రేమ్ కుమార్,గంగాధర్ తదితరులు ఉన్నారు.

## సిద్ది రామేశ్వర ఆలయంలో సామూహిక అభిషేకాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశిగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో కార్తీకమాస ఆదివారం సందర్భంగా సామూహిక అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజు పంతులు ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సామూహిక అభిషేకాలలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఆలయ కార్యాలయ నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ తెలిపారు

## ఇచ్చిన హామీలను సంవత్సరంలోపే ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే

(మొదటి పేజి తరువాయి)



హాయంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ, గ్రామల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలోని రైతులకు, నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే ఎన్నో పథకాలు అందించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం, గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేకుండా కుంటుపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బిన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, సొసైటీ చైర్మన్ మొహీనుద్దీన్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్,ఓబిసి మండల అధ్యక్షుడు లచ్చువార్ నితిన్, మాజీ సర్పంచులు జావిదోద్దీన్ రమేష్, గణేష్ నాయక్, రమేష్, కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు సాయిబాబా గౌడ్, సాయ రెడ్డి, సిహెచ్ రాములు, గంగ కృష్ణ, గయాసుద్దీన్, హాజీ ఖాన్,కార్తీక్, వినోద్, బన్సీ, షౌకత్, వెంకట్, పోచయ్య, కృష్ణ, సల్మాన్, శివ, షబ్బీర్, సద్దాం, సాయిలు, గంగారాం, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య రెంజల్ :**

ఆడపిల్లల కుటుంబాలలో ఆర్థికంగా వెలుగులు నింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరుగుతుందని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి మంజూరైనటువంటి 59 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి వర్గం, ఎమ్మెల్యేలు తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్నో సంక్షేమ పథకాలను సంవత్సరంలోపు నెరవేర్చడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లల కుటుంబాలలో ఆర్థికంగా వెలుగులు నింపేందుకై చెక్కులను అందించడం జరిగిందన్నారు. రైతులకు,రాష్ట్ర ప్రజలకు, నిరుపేదలకు ఎన్నికలు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బిన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, సొసైటీ చైర్మన్ మొహీనుద్దీన్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్,ఓబిసి మండల అధ్యక్షుడు లచ్చువార్ నితిన్, మాజీ సర్పంచులు జావిదోద్దీన్ రమేష్, గణేష్ నాయక్, రమేష్, కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు సాయిబాబాగౌడ్, సాయ రెడ్డి, సిహెచ్ రాములు, గంగ కృష్ణ, గయాసుద్దీన్, హాజీ ఖాన్,కార్తీక్, వినోద్, బన్సీ, షౌకత్, వెంకట్, పోచయ్య, కృష్ణ, సల్మాన్, శివ, షబ్బీర్, సద్దాం, సాయిలు, గంగారాం, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బాలికల వసతి గృహం ఆవరణలో సమాచార హక్కు చట్టంపై అవగాహన

### - జిల్లా ఆర్టిఐ సలహాదారులు లింగమయ్య

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం బి సి బాలికల వసతి గృహం ఆవరణలో సమాచారం హక్కు చట్టం 2005 పై వసతి గృహ విద్యార్థినులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు , సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు వసతి గృహ మ్యాట్రిన్ విజయశాంతి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కామారెడ్డి జిల్లా సలహాదారులు లింగమయ్య మాట్లాడుతూ,సమాచారహక్కుచట్టం అనేది ఒక వజ్రయుధం,అని అన్నారు బ్రహ్మాస్త్రం లాంటిదని తెలియజేసారు.అనంతరం ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం హక్కు చట్టం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలనీ, జవాబుదారితనం, పారదర్శకత ఉండాలని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థినులు మరి సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి సిఐటియు డిమాండ్

సూర్య కామారెడ్డి




రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీనిఅమలు వెంటనే అమలు చేయాలి. సిఐటియు.నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డి లోని. సిఐటియు ఆఫీసులో అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలోముఖ్య అతిథులుగా.హాజరైన.సిఐటియు.జిల్లా కన్వీనర్.కె. చంద్రశేఖర్. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా. మరియు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు. సురేష్ . మాటాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీ అమలు చేయకుండా. రోజుకొక కొత్త కొత్త పనులు పెడుతూ పని భారాన్ని మోపుతున్నారు. తప్ప. పనికి తగ్గట్టు. వేతనం ఇస్తలేరని ఆవేదన వ్యక్తపరిచారు. క్రష్ సెంటర్స్ పేర్లతో. అంగన్వాడి సెంటర్లలో జాతీయ నూతన విద్య విధానం కార్మికులకు తెలియకుండానే అమలుచేసే ధోరణి తప్ప అంగన్వాడీలను మార్పు పేరుతో. సీసీ కెమెరా. బయోమెట్రిక్. అంగన్వాడి సెంటర్లలో. ఎల్కేజీ యూకేజీ. అంటూ అంగన్వాడీలకు అయోమయానికి గురి చేస్తున్నారు. అంగన్వాడీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని. టాయిలెట్ రూమ్స్. భవనం లేని సెంటర్స్ కు కొత్త భవనం నిర్మించాలని. అంగన్వాడీలో కనీస వేతనం. 26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్. అంగన్వాడీలకు. అదనపు పని భారాలు పెంచుతూ. బి ఎల్ ఓ. కుటుంబ సర్వే. లాంటివి పనిభారాలు పెంచుతూ. వీరికి వచ్చే. పాత టీఏడీఏలు. హౌస్ రెంట్ బిల్లులు. కూరగాయల బిల్లులు. ఈవెంట్స్. బిల్లలు. ప్రతి అంగన్వాడీ కేంద్రానికి. ప్రభుత్వం. ప్రింట్ చేసిన. రిజిస్టర్స్. ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. రిటైర్మెంట్. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లకు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా. టీచర్స్ లకు. రెండు లక్షల రూపాయలు. హెల్పర్లకు. లక్ష రూపాయలు ఇవ్వాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మినీ అంగన్వాడి లను. మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించిన ప్రభుత్వం. వీరికి. మినీ వేతనం వెయ్యడం ఎంతవరకు సమంజసం. మనీ అంగన్వాడి కేంద్రాలకు. హెల్పర్స్ లను నియమించాలి. సీనియారిటీ. కలిగి ఉన్న హెల్పర్లకు. టీచర్లుగా ప్రమోట్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో.అంగన్వాడి యూనియన్.జిల్లా అధ్యక్షురాలు. వీ కల్పన. జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎస్. బాబాయ్. జిల్లా ఉపాధ్యక్షురాలు. బిలక్ష్మి.జిల్లా సహాయ కార్యదర్శి.ఆర్. అనసూయ. జిల్లా కమిటీ సభ్యులు సురేఖ రాణి. శోభారాణి. అంగన్వాడీ టీచర్స్ఆదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లికి బోనాల పండుగ

సూర్య రెంజల్



మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ మూడవ వార్షికోత్సవం సందర్భంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామ దేవత అయినటువంటి పెద్దమ్మతల్లి ఆలయంలో ఉదయం నుండి అమ్మవారికి ఒడిబియ్యం, నైవేద్యం సమర్పించి కార్యక్రమాలతో ఘనంగా పూజలను చేపట్టారు. గ్రామంలోని ప్రజలు ,సుఖసంతోషాలతో, పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలంటూ గ్రామ దేవతకు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో పురాతన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని పున్న ప్రతిష్టాపనతో, నూతనంగా ఆలయం నిర్మాణం చేపట్టి గత రెండు సంవత్సరాల నుండి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో యజ్ఞ, హెూమ, అన్నదాన కార్యక్రమాలను వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.అమ్మవారికి కులాల వరీగా ఏటలను బలి చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ,యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో ధాన్యం తరలింపును పరిశీలించిన తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలం లోని గండి మాసనిపేట్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం తాసిల్దార్ మహేందర్ కుమార్ , గిర్ధవార్ శ్రీనివాస్ తో కలిసి కొనుగోలు వద్ద ధాన్యం తరలింపుకు ఏర్పాటు చేసిన లారీలను పరిశీలించారు, అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు, లోడింగ్, అన్లోడింగ్ తొందరగా అయ్యే విధంగా చూస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని రెండు రోజులు సెంటర్లో వున్న నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు సెంటర్ల వద్ద రైతులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే తెలియజేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ , గిర్ధవార్ శ్రీనివాస్ తో పాటు కొనుగోలు కేంద్రాల్లో ఉండే నిర్వాహకులు , రైతులు పాల్గొన్నారు

## యువతి యువకులు మాలోత్ రేఖ నాయక్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

### - మాలోత్ రేఖ నాయక్‌కి సన్మానం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ కట్టకింద తండాకు చెందిన యువతి మాలోత్ రేఖ నాయక్ ఏఆర్ కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది ట్రైనింగ్ పూర్తి చేసుకొని గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా రేఖ నాయక్ తో పాటు తల్లిదండ్రులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మాట్లాడుతూ తండాలలో ఉన్న యువతి, యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. మాలోత్ రేఖ ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని అలాగే ఉద్యోగ వృత్తిలో మచ్చలేని ఉత్తమ ఉద్యోగిగా ఎదగాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండవాసులు తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యపు కొనుగోలను వేగవంతం చేయాలి

సూర్య- బిక్కనూర్

వరి ధాన్యపు కొనుగోలను వేగవంతం చేయాలని, ఎమ్మార్వో శివప్రసాద్ సొసైటీ సిబ్బందికి సూచించారు. ఆదివారం మండలంలోని బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలను వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి కిష్టయ్య, సొసైటీ చైర్మన్ మద్ది స్వామి, సొసైటీ సీఈఓ మహేశ్వరి, సొసైటీ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు



## ఆదివారం కూడా పోలింగ్ కేంద్రాలు తెరిచే ఉంటాయి

### - యువతి యువకులు ఓటరు గా నమోదు చేసుకోవాలి
### - తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లాడి మండలం కేంద్రంలో ఆదివారం జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ ఏర్పాటుచేసిన 251, 247 పోలింగ్ బూత్ లను తాసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ పరిశీలించారు, నూతన ఓటర్ల గురించి ఏమైనా దరఖాస్తులు వచ్చాయా అని బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు రిజిస్టర్లను తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు జనవరి 1 ,2025 నాటికి 18 ఏళ్ల నిండిన యువత ఫారం 6 ద్వారా బూత్ లెవెల్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు కీలకమైనదని , కొత్తగా ఓటర్ తో పాటు మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించిన బిఎల్ఓ లను సంప్రదించాలని సూచించారు ప్రత్యేకంగా ఓటర్ నమోదు ఆదివారం కూడా పోలింగ్ కేంద్రాల్లో ఉంటుందని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఆయన వెంట ఎల్లారెడ్డి గిర్ధవార్ శ్రీనివాస్, బి ఎల్ ఓ అమృత తోపాటు తదితరులు ఉన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

సూర్య రాజంపేట



రాజంపేట మండలంలోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఆర్గోండ, అన్నారం, అన్నారం తండా గ్రామాలలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, యువ నాయకులు సుభాష్ నాయక్, మండల యూత్ జనరల్ సెక్రటరీ ఎర్ర శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు శివయ్య, నారాయణ శ్యామయ్య, శ్రీనివాస్, రాములు,రాజు, గ్రామ అధ్యక్షులు, కిషన్, ఉపాధ్యక్షులు, తుల రవి, శ్యామయ్య, సర్దార్ నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఆలయ కోడెల ఆహారానికి వరిగడ్డి వితరణ

సూర్య- బిక్కనూర్

మండల కేంద్ర శివారులోని దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయంలో ఉన్న కోడెలకు ఆహారంగా వరిగడ్డిని మండల కేంద్రానికి చెందిన బత్తుల రాజు ఆదివారం ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహణాధికారి పద్మ శ్రీధర్ మాట్లాడుతూ రాజు 22 కట్టల వరిగడ్డిని ఆలయ కోడెలకు వితరణ చేయడం అభినందనీయమన్నారు. రైతులు వరి గడ్డిని కాల్చకుండా ఆలయంలో ఉన్న కోడెలకు ఆహారంగా తీసుకొని రావాలని చెప్పారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సూర్య- బిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన క్యాస్తి జ్యోతి అనే వివాహిత అనారోగ్యంతో మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న గ్రామ హరిజనవాడ పెద్దలు ఆమె అంతక్రియల కోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ రామగళ్ళ బిక్షపతి,స్వామి, సంఘ సభ్యులు పాల్గొన్నారు